
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 62
పేజీలు : 3
శనివారం 20 సెప్టెంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

## 2027కి పోలవరం
# జాతికి అంకితం చేస్తాం



## నీటి భద్రత కల్పించినప్పుడు అభివృద్ధి
## సీఎం చంద్రబాబు వెల్లడి

**టి మీడియా, సెప్టెంబర్ 19, అమరావతి బ్యూరో:**
రాష్ట్రంలోని ప్రజలందరికీ నీటి భద్రత కల్పించినప్పుడు అభివృద్ధి దానంతట అదే సాధ్యం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం నదుల అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఒక ప్రాంతంలో వరద వస్తే ఆ నీటిని మళ్లించి కరవుతో ఉన్న ప్రాంతం వాడుకునే పరిస్థితి తీసుకొస్తామని స్పష్టం చేశారు. విద్వేషాలకు తావివ్వకుండా దీనికి కలసి రావాలని పొరుగు రాష్ట్రాన్ని సీఎం కోరారు. అలాగే దేశంలో గంగా, కావేరీ నదులతోపాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న నదులన్నింటిని అనుసంధానం చేసిన రోజున భారత్ ప్రపంచానికే ఆహార ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే పరిస్థితి వస్తుందని అన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాష్ట్రంలో సమర్థ నీటి నిర్వహణ అంశంపై లఘు చర్చ నిర్వహించారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చర్చను ప్రారంభించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిన అప్పులు తీరుస్తూ పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాజెక్టులను ఆయా ప్రాధాన్యతలను బట్టి పూర్తి చేస్తామన్న నిమ్మల అందుకు నిర్దిష్ట ప్రణాళిక పెట్టుకున్నట్లు వివరించారు. చర్చలో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 10 ప్రణాళికల్లో నీరు ఒకటి: తర్వాత చర్చకు సమాధానమిచ్చిన సీఎం చంద్రబాబు తమ ప్రభుత్వం నిర్దేశించుకున్న మొదటి 10 ప్రణాళికల్లో నీరు ఒకటని స్పష్టం చేశారు. అందుకే నీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని జలాశయాల్లో 94 శాతం నీటి నిల్వ ఉందన్న ముఖ్యమంత్రి ఇప్పటికీ చాలా నీరు సముద్రంలోకి వృధాగా పోతుందని అన్నారు. అందుకే తాము నదుల అనుసంధానాన్ని చేపట్టినట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన సీఎం ఆయా ప్రాజెక్టుల్ని నిర్దిష్ట గడువుతో ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోగా పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను సైతం చెప్పిన మాట ప్రకారం పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టిసీమతో పాటు పోలవరం, వెలిగొండ, హంద్రీనీవాపై గతంలో జగన్ చేసిన వ్యాఖ్యలను ప్రదర్శించారు. అదే సమయంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా చేపట్టిన పనులతో పాటు ప్రస్తుతం సాగుతున్న పోలవరం పనులు, సుదీర్ఘ తీరం ప్రయాణించి చిత్తూరు జిల్లా పరమసముద్రం చేరిన కృష్ణా జలాలు, వాటికి ఇస్తున్న జల హారతిని సైతం ప్రదర్శించారు. నదులు అనుసంధానం చేస్తేనే నాకు సంతోషం: కుప్పానికి కృష్ణా జలాల్ని తీసుకెళ్లడం తన పూర్వ జన్మ సుకృతమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాను ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ప్రాజెక్టులు కట్టి నదుల అనుసంధానం చేస్తేనే తనకు అత్యంత సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఆల్మట్టి జలాశయం ఎత్తు పెంచడం ద్వారా కర్ణాటక 150 టీఎంసీలు, 16 పథకాల ద్వారా తెలంగాణ 130 టీఎంసీలు తీసుకెళ్లాలని ప్రణాళికలు వేస్తున్నాయన్న సోమిరెడ్డి ఈ వినియోగం పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వానికి సూచించారు.

# రికార్డులు తారుమారు

### ఎఫ్‌టీఎల్ వ్యవహారంలో ఇంజినీర్ల లీలలు

**టి మీడియా, సెప్టెంబర్ 19, హైదరాబాద్ బ్యూరో:**



రికార్డులు తారుమారు చేశారు. ఒకేరోజు రెండు రకాల మ్యాప్?లకు అంగీకారం తెలిపారు. ఎన్?వోసీ జారీకి సంబంధించి రికార్డులు సూపరింటెండెంట్? ఇంజినీర్?, చీఫ్? ఇంజినార్? కార్యాలయాల్లో లేకుండా చేశారు. అయితే కార్యాలయాల్లో లేవుగానీ రియల్?ఎస్టేట్ సంస్థ వద్ద మాత్రం ఆ పత్రాలు ఉన్నాయి. ఓ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు ఎన్వోసీకి సిఫార్సు చేసే డివిజన్‌తో సంబంధం లేకపోయినా సంతకం చేసి పంపడమే కాకుండా మళ్లీ ఎన్వోసీని రియల్‌ఎస్టేట్ సంస్థకు పంపించారు. ఎన్వోసీ ఇచ్చినప్పటి నుంచి సంవత్సరకాలం నుంచి ఆయన విధులకే రావడం లేదు. ఇంకో డివిజన్‌కు బదిలీచేస్తే అక్కడా చేరలేదు. ఎన్వోసీ జారీ చేయవచ్చని చీఫ్ ఇంజినీర్ క్లారిఫికేషన్ ఇస్తే, ఇందుకు సంబంధించిన రికార్డులు కూడా సీఈ కార్యాలయంలో లేవు ఈ మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలోని కొత్తకుంట వ్యవహారంపై హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదించారు. ఈనాడు – ఈటీవీ భారత్? వచ్చిన కథనంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నీటిపారుదలశాఖ ఇంజినీర్? ఇన్? చీఫ్?, ఈ శాఖ అదనపు కార్యదర్శి (విజిలెన్స్?) హైదరాబాద్? చీఫ్? ఇంజినీర్?ను కోరారు. ఈ మేరకు దర్యాప్తు పూర్తి చేసిన సీఈ బుధవారం నివేదిక సమర్పించారు.

**సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం నివేదికలో ఏం పేర్కొన్నారంటే**

లాంటెక్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ చేసిన సర్వే ప్రకారం కొత్తకుంట ఎఫ్‌టీఎల్ 8.284 ఎకరాలు. ఈ మ్యాప్‌పై ఏఈఈ గంగరాజు, డీఈఈ జగదీశ్వర్, ఈఈ బన్సీలాల్ సంతకాలు చేశారు.గతేడాది జూన్

మిగతా 3లో..

# రాజకీయ పార్టీలపై ఈసీ కొరడా

- 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు

**టీ మీడియా, సెప్టెంబర్ 19 ,ఢిల్లీ బ్యూరో :**
చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కఠిన చర్యలు చేపడుతోంది. తాజాగా గుర్తింపు పొందని 474 రాజకీయ పార్టీలను ఈసీ జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లలో (2019 నుంచి) ఒక్క ఎన్నికల్లోనూ బరిలోకి దిగని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు వేసింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ వీటికి భౌతికంగా ఎలాంటి కార్యలయాలు లేవని వెల్లడించింది. ఇటీవలే 334 పార్టీలను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు మరో రౌండ్‌లో 474 పార్టీలను గుర్తించి వేటు వేసింది. గత రెండు నెలల వ్యవధిలో 808 రాజకీయ పార్టీలను ఈసీ రద్దు చేసింది. ఇప్పటి వరకు 2,520 గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు ఉండగా, తాజా తొలగింపుతో ఆ సంఖ్య 2,046కు చేరుకుంది. దేశంలో ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ఈసీ తెలిపింది.రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మార్గదర్శకాల ప్రకారం, ఒక పార్టీ వరుసగా 6 సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయకపోతే, దానిని రిజిస్టర్డ్? పార్టీల జాబితా నుంచి తొలగిస్తారు. గత రెండు నెలల్లో ఈసీ రద్దు చేసిన పార్టీల్లో 14 బిహార్?కు చెందినవి కావడం గమనార్హం. బిహార్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ 14 పార్టీలపై వేటు పడడడం విశేషం.




**నిబంధనల ఉల్లంఘనలు**


2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో కొన్ని పార్టీలు, నిర్ణీత వ్యవధిలోపు తమ వార్షిక ఆడిట్? ఖాతాలను సమర్పించలేదు. మరికొన్ని ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, ఎన్నికల ఖర్చులను నివేదకలను దాఖలు చేయలేదు. ఇలాంటి పార్టీలు 359 వరకు ఉన్నాయి. ఇవి 23 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి. 2001 నుంచి ఈసీ మూడు నుంచి నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించే ప్రక్రియ ప్రారంభించింది. అయితే చట్టప్రకారం ఇలా పార్టీలను రద్దు నిర్దేశం ఏదీ లేకపోవడంతో, గతంలో సుప్రీంకోర్టు పార్టీల గుర్తింపు తొలగించకుండా పోల్? ప్యానెల్?కు ఆదేశాలు జారీ చేసింది. దీనితో ఈసీ పార్టీలను తొలగించే మార్గాన్ని కనుగొంది. మన దేశంలోని రాజకీయ పార్టీలు (జాతీయ, రాష్ట్ర, రిజిస్టర్డ్ అన్?రికగ్నైజ్డ్? పొలిటికల్ పార్టీలు) 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్? 39ఏ నిబంధనల ప్రకారం ఈసీ వద్ద నమోదు చేయబడతాయి. ఈ నిబంధన ప్రకారం, ఒకసారి రాజకీయ పార్టీగా నమోదు చేసుకున్న అసోసియేషన్ కొన్ని పన్ను మినహాయింపులు, ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతాయి.రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయడం, 2019 నుంచి లోక్?సభ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభలకు లేదా ఉపఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను, గుర్తింపు లేని పార్టీలను పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు నిర్వహించినట్లు ఈసీ అధికారులు తెలిపారు. అయితే బిహార్? ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలోని 14 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. దీని వల్ల ఆ పార్టీలు తమ అభ్యర్థులను ఎలక్షన్?లో నిలబెట్టలేవు.

# కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా?

## బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదు

- సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 19,ఢిల్లీ బ్యూరో :**
తన ఇంటికొచ్చిన వాళ్లకు కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. తన ఇంటికి వచ్చే వారి మెడలో ఏ కండువా వేస్తానో వచ్చేవాళ్లకు ఏం తెలుసని దిల్లీలో నిర్వహించిన చిట్?చాట్?లో సీఎం మాట్లాడారు. దిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ముగిసింది. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని, ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత కొరవడిందన్నారు. బీఆర్ఎస్‌కు 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని హరీశ్‌రావు అసెంబ్లీలో వెల్లడిస్తే, 37 కాదు అని కేటీఆర్ ఇంకో సంఖ్య చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే? దానం నాగేందర్ తన జీతభత్యాల నుంచి ఇప్పటికీ నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్‌ఎల్పీకి వెళుతున్నాయని చెప్పినట్లు ముఖ్యమంత్రి విలేకరులకు వివరించారు.ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని, ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కల్వకుంట్ల కుటుంబ వ్యవహారంలో సామాన్య ప్రజలకు ఏం సంబంధం లేదని కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు ఎప్పుడో సామాజికంగా బహిష్కరించారని తెలిపారు. 2014 నుంచి 19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేదని ఆక్షేపించారు. కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని, ఉద్యమం పేరుతో పోసుకున్న ఉసురు ఊరికే పోదని తీవ్ర విమర్శలు చేశారు. ఎంతోమంది తల్లిదండ్రులకు కేసీఆర్ కడుపుకోత మిగిల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ చెప్పిందే కిషన్ రెడ్డి చేస్తున్నారు : మెట్రో విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కేటీఆర్ కలిసి మెలికలు పెడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కేటీఆర్ చెబితే దిల్లీలో కిషన్‌రెడ్డి అదేమాదిరి చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్‌రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని, ఎల్ అండ్ టీతో ఒప్పందం ఉంటేనే అనుమతులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వ చెబుతోందని వెల్లడించారు. ప్రాజెక్టు వ్యయానికి ఎల్ అండ్ టీ అడుగుతున్న దానికి చాలా వ్యత్యాసం ఉందని, మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నగరంలో చివరి మైలు వరకు మెట్రో విస్తరించాలని చూస్తున్నట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎల్ అండ్ టీకి ప్రభుత్వం పలుచోట్ల స్థలాలు ఇచ్చిందని, వాటిని అభివృద్ధి చేసుకునే వెసులుబాటు కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలపై ఎల్ అండ్ టీ దృష్టి సారించలేదని చెప్పారు. కేసీఆర్ ఘనకార్యం వల్ల మెట్రోలో రాష్ట్ర ప్రజలపై రూ.3 వేల కోట్ల భారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగితే 15 లక్షల మందికి పైగా ప్రయాణం చేస్తారని సీఎం తెలిపారు.



### కేటీఆర్, కిషన్‌రెడ్డి అవినాభావ సంబంధం

కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్‌రెడ్డి పదేపదే అడిగారని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన 48 గంటల్లోనే విచారణ చేపట్టేలా చూస్తా అన్నారని సీఎం రేవంత్? రెడ్డి గుర్తుచేశారు. సీబీఐకి కేసు ఇచ్చి ఇన్ని రోజులైనా, దీనిపై కిషన్‌రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని ఆరోపించారు. సీబీఐ దర్యాప్తును ఆపమని కేటీఆర్ చెప్పినందు వల్లే కిషన్‌రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి మధ్య అంతటి అవినాభావ సంబంధం ఉందని చెప్పారు.కమిషన్ అంటే నిజానిజాలు నిర్ధరణ చేసే ఒక వ్యవస్థ అని 132 మందిని విచారణ చేసి వారి వాంగ్మూలాలు నమోదు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి తెలిపారు. అన్నీ నమోదు చేసి ఎవరు ఏ తప్పు చేశారో కమిషన్ నిర్ధారించిందని, ఇప్పుడు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి మొదటి నుంచి దర్యాప్తు చేయాల్సి ఉంటుందని అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, హైకోర్టులో లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇచ్చే వాళ్లమని వెల్లడించారు. అవగాహన లేని వాళ్లు మాట్లాడే ప్రతిదానికి తాను స్పందించే అవసరం లేదని స్పష్టం చేశారు.

### మావోయిస్టులపై దాడులు మంచిది కాదు

కేంద్రం దేశంలోని మావోయిస్టులపై దాడులు చేస్తోందని, పాకిస్థాన్ ఉగ్రవాదులతో మాత్రం చర్చలు జరుపుతోందని సీఎం రేవంత్? రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పౌరులతో మాత్రం చర్చలు జరపట్లేదని, ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోతామన్న కూడా అభ్యంతరం ఎందుకు? అని ప్రశ్నించారు. ఆయుధాలు వదిలి ప్రజా జీవితంలోకి వస్తామంటే ఆహ్వానించాల్సిందేనన్న సీఎం మావోయిస్టులపై కేంద్రం ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వ్యక్తులను టార్గెట్ చేసి చంపడం మంచిది కాదని ఆయన అన్నారు.గోదావరి జలాల్లో తెలంగాణకు 968 టీఎంసీలు కేటాయించారని, వాటిపై 75 ఏళ్ల రికార్డులు పరిశీలిస్తున్నట్లు సీఎం రేవంత్? తెలిపారు. పదేళ్లుగా కేసీఆర్ అంతా గందరగోళం చేశారని, ఒక ప్రాజెక్టు ఆయకట్టును కేసీఆర్ మరో ప్రాజెక్టులో చూపారని అన్నారు. ఒకే ఆయకట్టును అన్ని ప్రాజెక్టుల్లోనూ చూపించి అప్పులు తెచ్చారని, తుమ్మిడిహట్టి కోసం మిగులు జలాలు వాడుకుంటామని వెల్లడించారు. మహారాష్ట్ర నుంచి అపాయింట్‌మెంట్ వచ్చాక అక్కడికి వెళ్లి తుమ్మిడిహట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ వాళ్లే రాసుకుంటారు, వాళ్లే కామెంట్లు చేస్తారని విమర్శలు గుప్పించారు. మన పోలీసుల సాయంతోనే మహారాష్ట్ర పోలీసులు హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టుకున్నారని తెలిపారు.తెలంగాణ పోలీసులు గోవా, పుణేలోనూ ఆపరేషన్లు నిర్వహించారని, గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు ఎందుకు డ్రగ్స్ పట్టుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ప్రశ్నించారు. తన బంధువు ఇంట్లో డ్రగ్స్ దొరికినప్పుడు ప్రభుత్వాన్ని కేటీఆర్ అభినందిస్తే బావుండేదన్న సీఎం అప్పుడు అభినందిస్తే కేటీఆర్‌ను ఎవరూ శంకించేవారు కాదని అన్నారు. డ్రగ్స్‌తో దొరికిన వాళ్లని అరెస్టు చేస్తే బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు.

### రాష్ట్రపతి వద్ద పెండింగ్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పరిశీలన చేస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. మూడు బిల్లులు రాష్ట్రపతి వద్దే ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వారు నిర్ణయం తీసుకునే గడువు అంశం సుప్రీంకోర్టులో ఉందని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టు ఏం చెప్తుందో వేచి చూస్తున్నామని, న్యాయనిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. మళ్లీ కోర్టుకు వెళ్లాలా? లేదా అప్పుడే నిర్ణయం జరుగుతుందన్నారు.



## అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వండి

### ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి లేఖలు

**టి మీడియా, సెప్టెంబర్ 19, హైదరాబాద్ బ్యూరో :**
బీఆర్ఎస్ అభ్యర్థులుగా ఎన్నికల్లో గెలిచి, కాంగ్రెస్?లో చేరారని, వీరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితికే చెందిన ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్?కు సూచించింది. ఈ క్రమంలో తెలంగాణ స్పీకర్? ఈ విషయంపై సంబంధిత ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. వారి సమాధానం తీసుకున్నారు.తాజాగా ఇప్పుడు పార్టీ ఫిరాయింపు నోటీసులపై సమాధానాలిచ్చిన 8 మంది ఎమ్మెల్యేల వివరణలపై తమ అభ్యంతరాలను అఫిడవిట్? రూపంలో అందజేయాలని, ఫిర్యాదు చేసిన సంబంధిత బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలకు గురువారం శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు మరోసారి లేఖలు పంపించారు. స్పీకర్? వద్ద విచారణలో భాగంగా నోటీసులు స్వీకరించిన ఎమ్మెల్యేలు, ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల వాదనలు ఉండనున్నాయి కాబట్టి తదుపరి విచారణ కోసం లీగల్? ఫార్మాట్?లో అభ్యంతరాలను ఇవ్వాలని ఆ లేఖల్లో ఆయన పేర్కొన్నారు. లేఖ అందిన మూడు రోజుల్లోగా వాటిని అందించాలని గడువును విధించారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు భావిస్తున్న ఎమ్మెల్యేలకు సభాపతి వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. ఇలా తాఖీదులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో గద్వాల ఎమ్మెల్యే

మిగతా 3లో..

# దస్త్రాల దహనం కేసులో కీలక మలుపు

- మాజీ ఆర్డీవో మురళి అరెస్ట్



**టి మీడియా, సెప్టెంబర్ 19, మదనపల్లె:**
సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఆర్డీవో ఎం. సాకప్ప మురళిపై సుప్రీంకోర్టు కఠిన నిర్ణయం తీసుకుంది. జూన్ 2న వేసవి సెలవుల ధర్మాసనం ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను గురువారం సుప్రీంకోర్టు రద్దు చేసింది. దీంతో వెంటనే సీఐడీ పోలీసులు రంగంలోకి దిగి, మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని అరెస్టు చేశారు. తిరుపతిలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు.

**అగ్నిప్రమాదం వెనుక కుట్ర**
2024 జులై 21న రాత్రి 11.25 గంటల సమయంలో మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ ఘటనలో 2,400 పైగా కీలక దస్త్రాలు దగ్ధమయ్యాయి. తొలుత ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని భావించారు. కానీ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన తర్వాత దర్యాప్తులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసులు అనుమానితుల కాల్ డేటా విశ్లేషణలో, పలు ఇళ్లలో జరిపిన సోదాల్లో కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 2022 అక్టోబరు నుంచి 2024 ఫిబ్రవరి వరకు మదనపల్లెలో ఆర్డీవోగా పనిచేసిన మురళి ఆ రాత్రి ఘటనకు ఆరు గంటల ముందు కార్యాలయానికి వచ్చి గౌతమ్ అనే సీనియర్ అసిస్టెంట్‌తో మాట్లాడినట్లు ఆధారాలు తేలాయి.




**నిషేధిత భూముల కుంభకోణం**
మురళి తరచూ నిషేధిత భూములపై కేసులో ఎ-1, ఎ-3 నిందితులతో చర్చలు జరిపినట్లు దర్యాప్తులో తేలింది. 2022 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి 5 వరకు మురళి మదనపల్లెలో ఆర్డీవోగా పనిచేశారు. ఆయన ఆర్డీవోగా పనిచేసిన సమయంలో 14 వేల ఎకరాల నిషేధిత భూముల క్రమబద్ధీకరణలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం సస్పెండ్ చేసిన తర్వాత జరిగిన విచారణలో మొత్తం 48,360.12 ఎకరాల ఫ్రీహోల్డ్ భూమిలో 22,523.50 ఎకరాలను ఆయన కాలంలోనే అక్రమంగా క్రమబద్ధీకరించినట్లు బయటపడింది.మురళి ఇచ్చిన అధికారిక సమాచారం ఎ-3 మాధవ్ రెడ్డికి చేరిందని, అతని ఇంటి సోదాల్లో నిషేధిత భూముల రికార్డులు దొరికాయని పోలీసులు గుర్తించారు. కాల్ డేటా ఆధారాలు కూడా ఈ అంశాన్ని బలపరిచాయి. దాంతో నిందితులు కుమ్మక్కై సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సృష్టించి ఆధారాలను కాల్చివేయాలన్న కుట్ర పన్నారని పోలీసులు నిర్ధారించారు.

**కోర్టు పోరాటం** : మురళి ముందస్తు బెయిల్ కోసం తొలుత హైకోర్టును ఆశ్రయించగా, 2025 ఏప్రిల్ 10న హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. దాంతో సుప్రీంకోర్టును ఆశ్రయించి ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. జూన్ 2న వేసవి సెలవుల ధర్మాసనం ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే తాజాగా గురువారం జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలు, అఫిడవిట్లు పరిశీలించి, ఆ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.

**సీఐడీ అరెస్టు** : సుప్రీంకోర్టు ఉత్తర్వులు వెలువడిన గంటల వ్యవధిలోనే సీఐడీ పోలీసులు రంగంలోకి దిగారు. తిరుపతిలోని మురళి నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు వేగవంతం అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ కేసులో మరిన్ని ముఖ్య విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.మదనపల్లె దస్త్రాల దహనం కేసు కేవలం అగ్నిప్రమాదం మాత్రమే కాకుండా, వేల ఎకరాల నిషేధిత భూముల వ్యవహారంతో ముడిపడి ఉంది. ఒక మాజీ ఆర్డీవోనే నిందితుడిగా అరెస్టు కావడం కేసుకు మరింత ప్రాధాన్యం తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. సంబంధిత నిందితులపై మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



# ఫ్రైడే డ్రైడే"కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 19,చిన్నంబావి :**
మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే" కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.హాస్టల్ పరిసరాలన్ని వర్కర్స్ చేత శుభ్రం చేయించాక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -ఇదే స్ఫూర్తి ఇకముందు కూడా కొనసాగించాలని కోరారు..ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తి ఎప్పటికి,ఎవ్వరు మరచిపోవద్దన్నారు. అలాగే,మన తెలంగాణ ప్రభుత్వం ఈనెల 21 తేది నుంచి అక్టోబర్ 3 వ తేది వరకు దసరా సెలవులు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులు ఇట్టి సెలవుల పీరియడ్లో సమయం వృధా చేయకుండా ఉదయం నడక,మధ్యాహ్నం,సాయంత్రం సమయాలలో చదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు,విద్యార్థులు, వర్కర్స్ నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ ధాన్యం సేకరణ

- నిర్ణిత గడువులో ఎఫ్.సి.ఐకి అప్పగించాలి
- మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్



**టీ మీడియా ,సెప్టెంబర్ 19 ,వనపర్తి బ్యూరో :**
శుక్రవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్ మరియు సురక్ష రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వేగవంతం చేయాలని ఆయన మిల్లర్లకు సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లింగ్స్,ఎంఆర్ డెలివరీ అనేది ఒక కీలకమైన దశ అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.సకాలంలో సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే మిల్లర్లు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, మరియు ఇప్పటివరకు డెలివరీ చేసిన బియ్యం వివరాలను ఆయన పరిశీలించారు. తనిఖీ లో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిప్యూటీ మేనేజర్ జగన్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ సైతం పాల్గొన్నారు. ధాన్యం సేకరణ మరియు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంలో వారి పాత్ర ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ వివరించారు. సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ డెలివరీలలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం చాలా అవసరమని, దీనివల్ల సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయుడే కావాలి

- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన




**టీ మీడియా,సెప్టెంబర్19, ఎండపల్లి:**
బదిలీ అయిన ఉపాధ్యాయుడేకావాలంటూవిద్యార్థులతల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తూ విద్యాశాఖ అధికారుల తీరుపై మండి పడుతున్న సంఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ని కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది.కొత్తపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మూడు సంవత్సరాల క్రితం బి.తిరుపతి అనే మ్యాథ్స్ఇంగ్లీష్ టీచర్ బదిలీపై వచ్చి.విధుల్లో చేరినప్పటి నుండి అందరిలా కాకుండా అప్పటి వరకు స్కూల్ లో ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అహర్నిశలు పాటుపడి ముప్పై నుండి నలబై వరకు ఉండే విద్యార్థుల సంఖ్యను101,కి పెంచాడు.అంతే కాకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేయడంతో ఆనతికాలంలోనే విద్యార్థులతో పాటువారి తల్లిదండ్రులకు కూడ సదరు టీచర్ తిరుపతిపై ప్రత్యేక అభిమానం గ్రామస్థులకు కలిగింది. తమ ఉపాధ్యాయుడి బదిలీ రద్దు చేసి తమ గ్రామానికే పంపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉపాధ్యాయుడు బి.తిరుపతి లాంటి ఉపాధ్యాయుడు తమకు దొరకడం ఎంతో అదృష్టం అంటూ భావిస్తున్నారు. గ్రామస్తులు తిరుపతిలాంటిఉపాధ్యాయులు చివరికి డిప్టేషన్ పై బదిలీ అయ్యి వెళ్లిపోతున్నారని తెలిసి గ్రామస్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు.డిప్యూటేషన్ పేరుతో తిరుపతిని వెల్దుర్తి గ్రామానికి బదిలీ చేశారు. దీంతో కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలోవిద్యనభిసిస్తున్న విద్యార్థులతో పాటు వారితల్లిదండ్రులు,గ్రామస్తులు ఉపాధ్యాయుడు తిరుపతి ని అధికారులు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు వెనకాడుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంపొందించి గ్రామ పాఠశాలకు ప్రత్యేక స్థానం కల్పించిన తిరుపతిని బదిలీ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారులు స్పందించి తిరుపతి ని కొత్తపేట గ్రామంలో యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# బ్రిడ్జి కొరకు కలెక్టరేట్లో ధర్నా



**టీ మీడియా ,సెప్టెంబర్ 19 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ జూరాల కొత్తపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం ఉవ్వెత్తు ఎగిసిపడుతున్న ఉద్యమం. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నాప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోని జూరాల గ్రామం వద్ద పుష్కర ఘాట్ నుంచి ధరూరు మండలంలోని కొత్తపల్లి గ్రామం మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజుల కాలంలో గద్వాల ఆత్మకూరు సంస్థానాలను హత్య తక్కువ వ్యవధిలో కేవలం 10 కిలోమీటర్ల వ్యవధిలోనే ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం వద్ద అలాగే కొత్తపల్లి మీదుగా రాకపోకలు కొనసాగేవని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం అవుతున్న వేళ కావాలని కొంతమంది కుట్రపూరితంగా వ్యవహరిస్తూ లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. 1975 వ సంవత్సరంలోనే ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ఆనాటి ముఖ్యమంత్రి భూమి పూజ కూడా చేశారని అనివార్య కారణాలవల్ల పనులు జరగలేదని గుర్తు చేశారు. . బ్రిడ్జి నిర్మాణం కోసం దేనికైనా సిద్ధమంటూ ప్లేకార్డులను ప్రదర్శిస్తూ కలెక్టరేట్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీల నాయకులు, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు తమ్మలి విజయ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాసిమ్ గద్వాల కొత్తపల్లి మాజీ సర్పంచ్ అశోక్,సింగిల్ విండో చైర్మన్ మాజీ మహేశ్వర్ రెడ్డి,రేకులపల్లి హనుమంత్ రెడ్డి, గుంటుపల్లి మాజీ సర్పంచ్ మన్నెం స్వామి, చనిగొనిపల్లి సురేష్ రవి సుంకన్న,శ్రీరామ్ రెడ్డి, తెలుగు అంజి,పరశా మనోహర్ శంకర్ రాజు, ముదిరాజు రాము , పరుష విజయ్, మహేష్, శివ, గుంటిపల్లి రేకులపల్లి చనిగొనిపల్లి మరియు కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ



**టీ మీడియా, సెప్టెంబర్ 19, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహ కాల్వ లో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ( రాధ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా కార్మిక గనుల శాఖామంత్రి డా గడ్డం . వివేక్ వెంకట స్వామి , తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రాం రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్%డ%డైమండ్ అధినేత పల బట్ల ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ . స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి ,అరుణ , రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

- అన్నదాన ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**టీ మీడియా సెప్టెంబర్ 19 వనపర్తి బ్యూరో :**
మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా బిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మిలాద్ ఉన్ నబి పండుగ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతిక అని అందరూ ఐక్యత స్నేహభావంతో మెలగాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఈనెల 5వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున అదే రోజు5 గణేష్ నిమజ్జనం ఉన్నందున ముస్లింలు గొప్ప ఔదార్యాన్ని చాటుతూ అన్నదానం కార్యక్రమాన్ని 19వ తేదీ నాటికి వాయిదా వేయడం గొప్ప విషయమని అలాగే వనపర్తి జిల్లా అంటే హిందూ ముస్లిం లు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలిసి ఉంటారనే తమ ఐక్యత సంకేతాలను చాటారని ఎస్పీ కొనియాడారు. ఇలాంటి పండగలలో నేను పాల్పంచుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని తెలిపారు.ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఎన్నో చేయాలని బిఎస్ ఫౌండేషన్ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబ ఎండి బాబా చాన్ పాషా. ఎండి గౌస్. ఎండి ఆరిఫ్. సుల్తాన్. మహబూబ్ పాషా. నవాజ్. ఫయాజ్. సోహెల్ సమీర్ రిజ్వాన్ రఫీక్ తదితరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై ఎస్‌పికి పిర్యాదు



**టీ మీడియా ,సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో :**
గ్రూప్ - 1 అభ్యర్థులపై నిందలు మోపి వారి జీవితాల్లో చిచ్చుపెట్టిన పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కేటీఆర్ పై శుక్రవారం వనపర్తి ఎస్ పి రావుల గిరిధర్ కి ఫిర్యాదు చేశారు.రార్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో, కుటుంబాల్లో చిచ్చుపెట్టిన పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిద్రాహారాలు మాని రేయింబవళ్లు కష్టపడి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని వారన్నారురాజకీయ లబ్ధికోసం ఎలాంటి దారుణాల కైనా ఒడిగట్టె ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, నాయకులు శరవంద, ఎల్ఐసి కృష్ణ, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెలో కార్మికులు....వంట గదుల్లో విద్యార్థులు




**టీ మీడియా సెప్టెంబర్ 19 వనపర్తి బ్యూరో :**
ఎనిమిది రోజులుగా కార్మికులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు పస్తులుండటంతో పాటు వంట మనుషులుగా మారిన విద్యార్థులు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించి సమ్మె విరమించేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.కార్మికులకు మద్దతుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో గిరిజన కళాశాల బాలుర వసతి గృహం నందు విద్యార్థులతో నిరసన .ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది,జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్,ఈశ్వర్,విశాల్,శివ,మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన



**టీ మీడియా ,సెప్టెంబర్ 19 ,ఆత్మకూరు :**
ఆత్మకూర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలోసి ఐ శివకుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, %ాఉజూఉ% చట్టం, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక చట్టం, ఈవ్-టీజింగ్ నియంత్రణ, మంచి స్పర్శ చెడు స్పర్శ, మొబైల్ ఫోన్ల సముచిత వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్ఐ నరేందర్ వారి సిబ్బంది మరియు స్కూల్ హెడ్మాస్టర్ బాలరాజు ఇతర అధ్యాపక బృందం, 500 మంది విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.





# సమస్యల వలయంలో పాఠశాల, కళాశాల

- గిరిజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శివ నాయక్

**టీ మీడియా సెప్టెంబర్ 19 వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాల్లో ఉన్నా మర్రికుంట సమీపంలోనీ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ సిఓఈ బాలికల కళాశాల, పాఠశాల ఇంటర్ విద్యార్థులకు విద్య బోధించడానికి సరైనటువంటి టీచర్ ఫ్యాకల్టీ లేక ఇబ్బందులకు గురవుతున్న ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వం అందించిన సరైనటువంటి మెనూ పాటించకుండా తన ఇష్టం రాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని ఆర్ సి ఓ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ ఆవరణంలో ఉన్న గ్రౌండ్ ని కూడా శుభ్రం చేయకుండా కనీసం విద్యార్థులు చదువుకునేటువంటి గదులను కూడా క్లీన్ చేయకుండా కళాశాల మరియు పాఠశా నాకు విద్యార్థులకు ఎలాంటి సంబంధం లేదు అనే విధంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థుల యొక్క విద్యను దూరం చేస్తున్న ప్రిన్సిపల్ పై కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ కృష్ణా నాయక్ గోపాల్ నాయక్ వెంకటేష్ నాయక్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

- ముఖ్య అతిథిగా అడ్లూరి కాంతాకుమారి

**టీమీడియా,సెప్టెంబర్19,వెల్గటూర్:**
కుమ్మరిపల్లి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్-సతీమణి శాంతకుమారి విచ్చేసి పిల్లలతో బతుకమ్మ ఆటలు ఆడి విద్యర్థులను ఊతేజపరిచింది. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ... బతుకమ్మ సంబరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మెరుగు మురళి గౌడ్, అనుమాలా మంజుల, బందెల ఉదయ్ గౌడ్, పూదరి రమేష్, ఎంపిడిఓ కృపాకర్,ఎస్సై ఉమాసాగర్,ఆర్.ఐ రాజేశ్వరి, స్కూల్ ఇంచార్జి జ్యోతి, పాఠశాల సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం




**టీ మీడియా,సెప్టెంబర్ 19,రామగుండం ప్రతినిధి:**
ప్రాచీన యుద్ధకళలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.శుక్రవారం ఎన్టిపిసి స్థానిక విశ్వభారతి పాఠశాలలో శ్రీ హనుమాన్ అకాడ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కీర్తిశేషులు కంది రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కంది నాగరాజు దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా కంది నాగరాజును,కంది చంద్రయ్యను ప్రత్యేకంగా అభినందించారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాస్టర్ కంది నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్,తిరుపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి,ఆసిఫ్ పాషా,మడిపల్లి మల్లేష్, ముస్తఫా, ముచ్చ కుర్తి రమేష్, బొడిగే భరత్ గౌడ్, శ్రీకాంత్, సాయిరాం, కీర్తన్,కంది ఆంజనేయులు, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**టి మీడియా, సెప్టెంబర్ 19, అమరావతి బ్యూరో :**

ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నా క్షేత్ర స్థాయిలో సరిగా అమలు కావడం లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొన్న పవన్ కీలక అంశాలను ప్రస్తావించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్?ను పూర్తి స్థాయిలో కట్టడి చేయలేదన్నారు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలని, అయితే చాలా మందికి ఉపాధి పోతుందని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలను తయారు చేయాలని ప్రజలకు సూచించారు. మనుషుల రక్తంలో, జంతువుల పాలల్లో కూడా ప్లాస్టిక్ అవశేషాలు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యతని పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన అవసరమన్న పవన్, పారిశ్రామికవేత్తలు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు నిధులు కూడా అవసరమన్న ఉపముఖ్యమంత్రి, ప్రజల్లో అవగాహన రావాలంటే ఏం చేయాలనే అంశంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. తమ శాఖ ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించేలా మూడు నెలల్లో కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు. ప్రజలంతా కలిసి వచ్చినప్పుడే నిషేధం సాధ్యమని స్పష్టం చేశారు. ఆవుల కడుపులో సుమారు 70 కిలోల ప్లాస్టిక్ తొలగించిన ఘటనలు నమోదయ్యాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి చాలా ఏళ్లు పడుతుంది. ప్లాస్టిక్ పూర్తిగా భూమిలో కలిసిపోవట్లేదు. చిన్నచిన్న ముక్కలుగా విడిపోయి అలానే ఉండిపోతుంది. వీటన్నింటికి సంబంధించి 2, 3 నెలల్లో కార్యాచరణ ప్రణాళిక తయారుచేస్తాం. ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు తిరుమలలో చాలా ప్రయత్నం చేస్తున్నారు. తిరుమలలో లక్షలాదిమంది భక్తులు క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారు. తిరుమలకు బాటిళ్లు, కవర్లు ఎవరూ తీసుకెళ్లట్లేదు, ప్రత్యామ్నాయంగా గాజు సీసాలు తీసుకెళ్తున్నారు". - పవన్ కల్యాణ్?, ఉప ముఖ్యమంత్రివిజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. కాలుష్య పరిశ్రమలపై చర్యలకు డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్? స్పందిస్తూ కాలుష్యం పేరుతో పరిశ్రమ మూసి వేస్తే వేలాది మంది ఉద్యోగులు రోడ్లపై పడతారని తెలిపారు. తప్పు చేసినట్లు తేలితే చర్యలు ఉంటాయని, రాంకీ సంస్థపై చర్యలు తీసుకున్న విషయం ప్రస్తావించారు. కాలుష్య నియంత్రణ మండలికి ప్రత్యేకంగా ఉద్యోగులు లేరని, స్థానిక సంస్థలతో కలిసి మాత్రమే వారు సమన్వయం చేసుకుని పని చేస్తారని వివరించారు. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలోనూ చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్? అన్నారు. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డులో ఎవరినీ నియమించలేదన్న పవన్, పొల్యూషన్ అనేది స్థానిక సంస్థలతో సంబంధం ఉన్న విషయమని పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరని, రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసు ఇచ్చి చర్యలు తీసుకున్నామని తెలిపారు. వెంటనే చర్యలంటే ఎన్ని పరిశ్రమలు మూతపడిపోతాయో అలోచించాలని, పరిశ్రమలు ఆపేసుకుంటూ పోతే చాలా కుటుంబాలు రోడ్డుపై పడతాయని వ్యాఖ్యానించారు. పొల్యూషన్ లేకుండా ఏ పరిశ్రమా లేదన్న పవన్‌కల్యాణ్, కాలుష్య నియంత్రణ పరిశ్రమలు, ప్రజలు, అధికారుల బాధ్యత అని అన్నారు. అందరూ బాధ్యత తీసుకునేలా చర్యలు ఉండాలని, పారిశ్రామికవేత్తలను భయపెట్టడం తమ ఉద్దేశం కాదని తెలిపారు. పొల్యూషన్ వల్ల మాస్కులు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని, అందుకే తానే వెళ్లి దీనిపై ఓ నివేదిక అందజేస్తానని పేర్కొన్నారు.

# అమెరికా పోలీసుల కాల్పులు


- మహబూబ్‌నగర్ వాసి మృతి



**టి మీడియా, సెప్టెంబర్ 19, మహబూబ్‌నగర్ :**

అమెరికాలో మహబూబ్‌నగర్ వాసి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఇద్దరు మిత్రుల మధ్య గొడవ చల్లారక పోవడంతో పోలీసులు కాల్పులు జరపారు. ఈ కాల్పుల్లో అక్కడే ఉన్న మహబూబ్‌నగర్ వాసి అమెరుద్దీన్ (29)కు బుల్లెట్ తగిలి ప్రాణాలు వదిలాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన అమెరుద్దీన్ 2016 సంవత్సరంలో అమెరికా వెళ్లాడు. అక్కడి యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాలో ఎంఎస్ పూర్తి చేశాడు. అనంతరం ఓ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. 6 నెలల క్రితం ఉద్యోగ ఒప్పందం ముగిసింది. దీంతో ఎక్స్‌టెన్షన్ లేక తన మిత్రులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు మిత్రుల మధ్య గొడవ జరిగింది. వారిలో ఒకరు పోలీసులకు సమాచారం తెలియజేశారు. పోలీసులు వచ్చినా గొడవ ఆగలేదు. దీంతో అమెరికా పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ప్రమాదవశాత్తు ఆ తూటా వెళ్లి అమెరుద్దీన్‌కు తగిలింది. దీంతో అతను ప్రాణాలను కోల్పోయాడు. వెంటనే అక్కడి మిత్రులు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. చికాగోలో ఉంటున్న మృతుడి మామయ్య ఘటనా స్థలికి చెరుకున్నారు. ఎనిమిది రోజుల క్రితం ఊర్లోని తన తల్లిదండ్రులతో అమెరుద్దీన్ మాట్లాడినట్లు స్థానికంగా ఉన్నవారు చెబుతున్నారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు జరిగిందన్నదానిపై స్పష్టమైన సమాచారం లేదు.

## మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వానం



**టీ మీడియా, సెప్టెంబర్ 18,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు మాజీ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్ , ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ట్రాంజెండర్స్‌కి కౌన్సిలింగ్



**టీ మీడియా, సెప్టెంబర్ 18,మేడ్చల్:**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం ట్రాన్స్ జెండర్స్ కి అందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా లేదా ఏవైనా గృహప్రవేశల, సందర్భంగా ప్రజలను ఎటువంటి ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేయొద్దు అన్నారు ఒకవేళ ఎవరినైనా బలవంతంగా ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేస్తే వారిపై కేసు నమోదు చేయబడుతుందని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.



## జ్ఞాపకార్థం మహిళలకు కోలల పంపిణీ

**టీ మీడియా , సెప్టెంబర్ 19, పెద్దపల్లి బ్యూరో :**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని కోలాటం బృందాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి మాతృపిత్రులు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరకి కోలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహిళలు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ,యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కె రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుకర్, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి,కూస సతీష్, ఎండి రహీం ఖాన్, నోముల కిరణ్,జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, చీర్లంచ రమేష్, గుడ్ల నరేష్, ముస్కె చెర్ల రవి,బండారి సంపత్, గుడ్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, పెంట రాజయ్య, నోముల కనకయ్య, రానవేణ వెంకట రాజ్యం, ముస్కె కుమార్, గొడుగు రాజ్ కుమార్, గొడుగు సతీష్, ఈర్ల హరీష్, గొడుగు మధునయ్య , చీర పోషాలు,అధిక సంఖ్యలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

బండ్ల కృష్ణమోహన్?రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్?, పటాన్?చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్?రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్?రెడ్డి, రాజేంద్రనగర్? ఎమ్మెల్యే ప్రకాశ్?గౌడ్?, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్పీకర్? గడ్డం ప్రసాద్?కుమార్?కు లిఖితపూర్వకంగా సమాధానాలు ఇచ్చారు. అయితే వీరితోపాటు నోటీసులు స్వీకరించిన శాసనసభ్యులు స్టేషన్? ఘన్?పూర్? ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్? ఎమ్మెల్యే దానం నాగేందర్? మాత్రం ఇంకా సమాధానాలు ఇవ్వలేదని తెలుస్తోంది. తాము పార్టీ మారలేదని, బీఆర్?ఎస్?లోనే కొనసాగుతున్నామని ఫిరాయింపు నోటీసులకు వివరణలిచ్చిన 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్?కు సమాధానం ఇచ్చారు. దీనిపై అభ్యంతరాలుంటే చెప్పాలని ఈ నెల 11న స్పీకర్? కార్యాలయం సంబంధిత ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలకు వేర్వేరుగా లేఖలు పంపించింది. ఇలా బండ్ల కృష్ణమోహన్?రెడ్డి వివరణను పల్లా రాజేశ్వర్?రెడ్డికి అందజేశారు. అలాగే అరికెపూడి గాంధీ, ప్రకాశ్?గౌడ్?ల వివరణలను డాక్టర్? కల్వకుంట్ల సంజయ్?కి ఇచ్చారు. పోచారం శ్రీనివాస్?రెడ్డి, సంజయ్?ల వివరణలను జగదీశ్?రెడ్డి అందించారు. గూడెం మహిపాల్?రెడ్డి, కాలె యాదయ్యల సమాధానాలను చింతా ప్రభాకర్?కు ఇచ్చారు. తెల్లం వెంకట్రావు వివరణను కేపీ వివేకానందకు అందజేశారు. వీరిలో అరికెపూడి గాంధీ, ప్రకాశ్?గౌడ్?లపై కల్వకుంట్ల సంజయ్? అభ్యంతరాలు మినహా మిగిలిన ఆరుగురిపై అభ్యంతరాలు, ఆధారాలను ఈనెల 15న బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు జగదీశ్?రెడ్డి, వివేకానంద, చింతాప్రభాకర్?లు అసెంబ్లీ కార్యాలయంలో అందజేశారు.

### ఆధారాల సమర్పణకు ఏర్పాట్లు

వీటిని పరిశీలించిన అసెంబ్లీ అధికారులు న్యాయ సమీక్షకు అనువైన రీతిలో తాజాగా అఫిడవిట్? రూపంలో అభ్యంతరాలు, ఆధారాలను తిరిగి పంపించాలని బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలకు లేఖలు రాశారు. గురువారం రెండోసారి లేఖలు అందుకున్న ఫిర్యాదు చేసిన బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు పార్టీ న్యాయ విభాగం ఈ సమస్యను తీసుకెళ్లారు. ఇంతకుముందు ఇవ్వలేకపోయిన అరికెపూడి గాంధీ, ప్రకాశ్?గౌడ్?లపై అభ్యంతరాలు, ఆధారాలను కూడా కలుపుకొని ఈ దఫా మొత్తం 8 మందిపై న్యాయ సమీక్షకు అనుగుణంగా ఆధారాలు సమర్పించేందుకు బీఆర్?ఎస్? ఏర్పాట్లు చేస్తోంది. గతంలో ఆధారాలు సమర్పించినప్పుడు నోటరీ రూపంలో ఇచ్చామని, అలాగే పెన్?డ్రైవ్?లు, పేపర్? కట్టింగ్?లు కూడా అందించామని బీఆర్?ఎస్? వర్గాలు తెలిపాయి.

# యూట్యూబ్‌లో చూసి చైన్ స్నాచింగ్

- 15 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం



**టి మీడియా, సెప్టెంబర్ 19,హైదరాబాద్ :**

స్మార్ట్‌ఫోన్‌ను ఎలాగైనా ఉపయోగించుకోవచ్చు. మన ఉన్నతికైనా, పతనానికైనా వాడుకోవచ్చు. స్మార్ట్?ఫోన్?తో మన చదువుకు, నైపుణ్యాభివృద్ధికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి వినియోగించుకుని అభివృద్ధి సాధించినవారు ఎందరో ఉన్నారు. అయితే ఇదే సదుపాయాన్ని చెడుకు వినియోగించుకుని పాడైపోయిన వారు కూడా ఉన్నారు. హైదరాబాద్? నగరంలో ఇదే తరహాలో ఓ వ్యక్తి తన ఫోన్?ను వినియోగించుకుని కొత్త విషయాలు తెలుసుకోవడం ప్రారంభించాడు. గూగుల్?, యూట్యూబ్? వంటి మాధ్యమాలలో చైన్? స్నాచింగ్ ఎలా చెయ్యాలి? చేశాక వారి నుంచి ఎలా తప్పించుకోవాలి? చైన్? స్నాచింగ్ ద్వారా ఎంత డబ్బు సంపాదించవచ్చు? వంటి అంశాలను వెతకడం ప్రారంభించాడు. చివరగా ఒక రోజు తన నైపుణ్యాన్ని పరీక్షించాలని రోడ్డుపై వెళ్తున్న ఓ యువతిపై చైన్? స్నాచింగ్?కు పాల్పడ్డాడు.

### నడిరోడ్డుపై వెంబడించిన పోలీసులు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మెహదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 7.30 సమయంలో కోకాపేట్ నుంచి మెహదీపట్నానికి వచ్చిన యువతి రోడ్డు క్రాస్ చేస్తుండగా చైన్ స్నాచింగ్ జరిగింది. నిందితుడు షేక్ అలీమ్ ఆమె గొలుసును లాగేశాడు. అదే సమయంలో అక్కడే సివిల్ డ్రస్?లో కానిస్టేబుల్స్ విక్రం, సిద్ధార్థ విధులు నిర్వహిస్తున్నారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో వెంటనే వారిద్దరూ అప్రమత్తమయ్యారు. సినిమా స్టైల్?లో నిందితుడిని నడిరోడ్డుపై వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న 15 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

### యూట్యూబ్‌లో వీడియోలు చూసి

ఈ ఘటనపై ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ కుమార్ వివరాలు వెల్లడించారు. విచారణలో నిందితుడు షేక్ అలీమ్ చైన్ స్నాచింగ్ పద్ధతులు, దొంగతనం తర్వాత ఎలా తప్పించుకోవాలో యూట్యూబ్ వీడియోలు చూసి నేర్చుకున్నట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించిన విక్రం, సిద్ధార్థ ధైర్యసాహసాలను ఏసీపీ ప్రశంసించారు. వారి పనితీరును అభినందించి వారిద్దరికీ రివార్డు అందజేస్తామని ఏసీపీ తెలిపారు

# ఇళ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం

## లబ్ధిదారులకు తప్పనితిప్పలు

- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం




**టి మీడియా, సెప్టెంబర్ 19, ఖమ్మం :**

పేదల సొంతింటి కల నెరవేరటానికి పలు రకాల అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఆధార్, బ్యాంకు అకౌంట్? ఇబ్బందులతో పాటు కొన్ని సాంకేతిక కారణాల వల్ల బిల్లులు సకాలంలో అందటం లేదు. సమస్య పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాళ్లరిగేలా చేస్తున్నారు.

**మచ్చుకు కొన్ని**

ఖమ్మం జిల్లాలోని కొణిజర్లకు చెందిన దుగ్యాల రేణుక అనే మహిళ పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. బేస్?మెంట్(పునాది) వరకు నులు పూర్తయ్యాయి. అధికారులు ఫొటోలు కూడా తీసుకున్నారు. 'పదిహేను రోజులు దాటినా ఇంతవరకు ఖాతాలో సొమ్ము జమకాలేదు. ప్రభుత్వం ఇచ్చిన హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్? చేశాను. ఇంజినీరింగ్ అధికారులు ఇంటి ప్లాన్, ఫొటోలు అప్?లోడ్? చేయలేదని చెప్పారు. ఇంటి బిల్లు అందితేనే నిర్మాణ పనులు ముందుకు సాగుతాయి' అని రేణుక తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 31వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 15,400 ఇళ్ల నిర్మాణం పునాది వరకు, 3వేల గృహాల నిర్మాణం రూఫ్ లెవల్ వరకు పూర్తయ్యాయి.

**మంజూరులో ఒకటి ఆధార్‌లో మరొకటి**

ఇళ్ల పథకం లబ్ధిదారుల పేర్లు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో ఒకరకంగా, ఆధార్‌లో మరోరకంగా ఉన్నాయి. వీటిని సరిచేస్తేనే ఇళ్లకు సంబంధించిన యాప్‌లో వివరాలు కనిపిస్తాయి. ఇందుకోసం లబ్ధిదారులు ఆధార్ కేంద్రాలకు వెళ్లి బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో లబ్ధిదారుగా మహిళ పేరు కనిపిస్తుంటే ఆధార్ నంబర్ ఆమె భర్తది ఉండటం లాంటి వాటి వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలంటే రెవెన్యూ అధికారుల నుంచి నివాస ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. ఇందుకు సుమారు 10 రోజుల సమయం పడుతుంది. ఇంటి నిర్మాణం తొలుత పంచాయతీ కార్యదర్శి యాప్‌లో నమోదయిన అనంతరం, దానిని ఇంజినీరింగ్ అధికారి పరిశీలించి బిల్లు మంజూరుకు ఉన్నతాధికారులకు పంపిస్తారు. అనంతరం ఆయా లబ్ధిదారుల అకౌంట్లలో సొమ్ము జమవుతుంది. ఆన్‌లైన్‌లో వివరాల నమోదు సమయంలో ఇచ్చిన బ్యాంకు అకౌంట్లో కాకుండా మరో ఖాతాలో సొమ్ము పడుతుందని పలువురు లబ్ధిదారులు గుర్తించారు. పోస్టాఫీసు అకౌంట్లో రోజుకు నగదు పరిమితి తక్కువ ఉండటం, జీరో అకౌంట్‌లో సొమ్ము జమవటం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ హెల్ప్?లైన్? నంబర్?కు కాల్? చేస్తున్నారు. తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరిస్తున్నాం : లబ్ధిదారుల పేర్లు, బ్యాంకు అకౌంట్? తదితర వివరాలు సక్రమంగా ఉన్నా కొంతమంది లబ్ధిదారులకు బిల్లులు అందట్లేదు. కారణాలు అధికారులకూ తెలియకపోవటం వల్ల సమస్య అలానే కొనసాగుతోంది. ఎల్-3 జాబితాలోని లబ్ధిదారులను ఎల్-1లోకి తీసుకొచ్చి ఇంటి మంజూరు పత్రాన్ని ఇచ్చారు. ఇలాంటి లబ్ధిదారులకూ బిల్లుల చెల్లింపు విషయంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. 'కొంతమంది లబ్ధిదారుల ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు అకౌంట్లో సొమ్ము జమవుతుంది. వేరే బ్యాంకు ఖాతాలో పడుతున్నప్పటికీ వెంటనే సమాచారం ఇస్తున్నాం. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే పరిష్కరిస్తున్నామని అని గృహనిర్మాణశాఖ కొణిజర్ల ఏఈ ఉమామహేశ్వరరావు వెల్లడించారు.

# రికార్డులు తారుమారు

(మొదటిపేజీ తరువాయి..)

19న అప్పటి ఏఈఈ గోవిందనాయక్ ఆ ప్రాంతాన్ని పరిశీలించినప్పుడు కొత్తకుంట ఎఫ్‌టీఎల్‌లో సీసీ డ్రెయిన్ నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్? సూచన మేరకు 2025 ఫిబ్రవరి 8న నీటిపారుదల, హైడ్రా అధికారులు పరిశీలించి సీసీ డ్రెయిన్‌ను తొలగించారు. అయితే తనకు 12 ఎకరాల 32.2 గుంటలకు ఎన్వోసీ ఉందని భూయాజమాన్య ప్రతినిధి డాక్యుమెంట్లు అధికారులకు చూపించారు. వాటిని పరిశీలించగా ఎన్వోసీలో ఎఫ్‌టీఎల్ 2.03 ఎకరాలు కాగా, కానీ రికార్డు ప్రకారం 8.284 ఎకరాలుగా రికార్డు అయ్యి ఉంది. మా కార్యాలయంలో ఉన్న రికార్డుల ప్రకారం దరఖాస్తుదారు పి.వి.రాజారత్నం ఎస్ఈ కార్యాలయంలోగానీ, హైదరాబాద్ ఇరిగేషన్ డివిజన్-1 ఈఈ కార్యాలయంలో గానీ ఎన్వోసీకి అప్లై చేయలేదు. ఎస్ఈ దరఖాస్తుదారు రాజరత్నంకు రాసినట్లుగా చెబుతున్న లేఖలో పేర్కొన్న నంబరును పరిశీలించగా ఔట్‌వార్డ్ రిజిస్టర్‌లో ఎంట్రీ ఉంది గానీ, ఈ లేఖ మాత్రం లేదు. సబ్‌డివిజన్ కార్యాలయంలో ఉంటే తెప్పించాం. 2024 జులై 19న రాసిన ఈ లేఖలో అంతకుముందురోజు(18న) సీఈ నుంచి వచ్చిన మెమోను ప్రస్తావించారు. అయితే ఇన్‌వార్డ్ రిజిస్టర్‌లో ఇందుకు సంబంధించిన వివరాలేమీలేవు. ఈ కాపీని కూడా సబ్‌డివిజన్ కార్యాలయం నుంచి తెప్పించాం.

సీఈ జారీచేసిన మెమోలో 2021 మార్చి 10న ఈఈ రాసిన లేఖ గురించి ప్రస్తావించారు. అయితే ఈ లేఖకు సంబంధించిన వివరాలు కూడా సీఈ కార్యాలయం ఇన్‌వార్డ్ రిజిస్టర్‌లో లేవు. ఈఈ కార్యాలయం ఔట్‌వార్డ్ రిజిస్టర్‌లో పరిశీలించగా, ఈ నంబరు వేరే అంశానికి సంబంధించినదిగా తేలింది. రాజారత్నం చెబుతున్న ఎన్వోసీకి సంబంధించి రికార్డులు పరిశీలించగా ఎస్ఈ లేదా ఈఈ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన అప్లికేషనే లేదు. సీఈ మెమోలో పేర్కొన్న నంబర్లను పరిశీలిస్తే కొన్ని ఔట్‌వార్డ్ రిజిస్టర్‌లో రాసి ఉన్నాయి వాటికి సంబంధించిన కాపీలు మాత్రం దొరకలేదు. కొన్ని ఎంట్రీలు ఈ అంశానికి సంబంధించినవి కావు కొన్ని ఖాళీగా ఉన్నాయిఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గంగరాజు ఒకేరోజు రెండు వేర్వేరు ఎఫ్‌టీఎల్ మ్యాప్‌లను జారీ చేశారు. 2023 ఫిబ్రవరి 16న ఒకదాంట్లో ఎఫ్‌టీఎల్ ప్రాంతం 2.018, మరోదాంట్లో 8.284 ఎకరాలుగా పేర్కొన్నారు. మంకల్ గ్రామం ఈయన పరిధి కాకపోయినా ఎన్వోసీకి సిఫార్సు చేశారు. సబ్‌డివిజన్ కార్యాలయం నుంచి ఎస్ఈ కార్యాలయం వరకు అన్ని రికార్డులు లేకుండా కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగదీశ్వర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బన్సీలాల్‌లు రెండు వేర్వేరు ఎఫ్‌టీఎల్ మ్యాప్‌లు జారీచేయడంతో పాటు ఎన్వోసీకి సిఫార్సు చేశారు. సీఈ ఇచ్చిన మెమో తమ కార్యాలయానికి రావడం గానీ లేదా తమ కార్యాలయం వివరణ కోరడంగానీ జరగలేదు అని ఎస్ఈ హైదర్‌ఖాన్ హైడ్రా కమిషనర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

గతేడాది జులై 24న సీఈ ధర్మా జారీ చేసిన వివరణ ప్రకారం సబ్‌డివిజన్‌లో ఉన్న ఫైల్‌ను పరిశీలిస్తే దీన్ని సీఈ కార్యాలయంలో సర్క్యులేట్ చేయకుండా ఆయనే సొంతంగా సంతకం చేశారు. కిందిస్థాయికి ఫైల్‌ను సర్క్యులేట్ చేయకుండా చేశారు. 2021 మార్చి 16న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బన్సీలాల్ వివరణతో మెమో ఇస్తే, ఇదే దరఖాస్తుపై పి.వి.రాజరత్నం విజ్ఞప్తి మేరకు గత చీఫ్ ఇంజినీర్ ధర్మా గతేడాది జులై 18న వివరణ ఇచ్చారు. అయితే ఈ రెండింటికీ సంబంధించిన రికార్డులు ఏవీ చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో లేవు. రికార్డులను నిబంధనల ప్రకారం ఫైల్ సర్క్యులేట్ చేయకుండా నేరుగానే ఇచ్చినట్లు సమాచారం. ఫైళ్లు అదృశ్యం కావడం కూడా యాదృచ్ఛికం కాదు పథకం ప్రకారం జరిగినట్లుగా స్పష్టమవుతోంది. మరింత లోతుగా దర్యాప్తుచేసి బాధ్యులను గుర్తించాల్సిన అవసరం ఉంది.



## భార్యతో గొడవ పోలీసులపై దాడి

**టి మీడియా, సెప్టెంబర్ 19,భైంసా:**

భార్యభర్తల మధ్య గొడవలు జరగడం సహజం. తిట్టుకుంటారు కలుస్తారు అంతా మామూలే. కానీ ఈ భార్యభర్తల గొడవ ఏకంగా పోలీసులపై దాడికి దారి తీసింది. ప్రస్తుతం హెడ్?కానిస్టేబుల్? చికిత్స తీసుకుంటుండగా, నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. పూర్తి వివరాల్లోకెళ్తేమహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లాలోని ధర్మాబాద్?కు చెందిన అబ్దుల్? కలిమ్ అనే వ్యక్తికి నిర్మల్? జిల్లా భైంసా పట్టణానికి చెందిన యువతితో వివాహం జరిగింది. ఇద్దరి మధ్యలో ఏ విషయంలో గొడవలు జరిగాయో కానీ కొన్ని రోజుల నుంచి భార్య అమ్మగారింటి దగ్గర ఉంటుంది. గురువారం అబ్దుల్? తన అత్తగారింటి వచ్చాడు. భార్యతో గొడవ పడ్డాడు. ఇద్దరు వాదించుకున్నారు. అత్తింటి వారితో కూడా అబ్దుల్? గొడవకు దిగాడు. దీంతో ఆమె 'నువ్వు ఇలానే చేస్తే నీపైన పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేస్తా' అని బెదిరించింది. అలా అనేసరికి అబ్దుల్?కు ఇంకా కోపం వచ్చింది. కోపాన్ని తట్టుకోలేకపోయాడు. 'మీరేంది నాపై కేసు పెట్టేది, వాళ్లు నన్నేం చేసేది. నేనే పోలీసులను చంపేస్తా' అని అక్కడి నుంచి వచ్చేశాడు.

### ఎటు వెళ్తున్నావ్ అనేలోపే

అత్తగారింటి నుంచి నేరుగా కుబీర్ పోలీస్ స్టేషన్?కు వెళ్లాడు. వెంబడి కత్తి తెచ్చుకున్నాడు. లోపలికి వచ్చిన అబ్దుల్? అటు ఇటూ చూడగా అక్కడ పని చేసుకుంటున్న హెడ్?కానిస్టేబుల్? నారాయణ ఎటు వెళ్తున్నావ్?, ఎవరు కావాలి అని అడిగే సరికి అదే కోపంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. నారాయణ కేకలు విని అక్కడికి వచ్చిన హోంగార్డు గిరిని కూడా గాయపరిచాడు. తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణారెడ్డి గాయలపాలైన ఇద్దరినీ భైంసా ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని గాలించి అరెస్ట్ చేశారు. అబ్దుల్?ను రిమాండ్?కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ అవినాష్ కుమార్? తెలిపారు.